

గౌలిదొడ్డిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖయాదగిరి



కూరగాయలు విక్రయిస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నేత, రాష్ట్ర ట్రేడ్‌యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ



ఖానాపూర్‌లో ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహిస్తున్న నర్సింహ, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణ,తదితరులు



మణికొండలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



శంషాబాద్ మున్సిపాలిటీలోని 6వ వార్డులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న గణేశ్‌గుప్త

# గులాబీ జెండా ఎగురేస్తాం

- ప్రకాశ్‌గౌడ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం
- నార్సింగి, మణికొండలో జోరుగా ఇంటింటికీ ప్రచారం

మణికొండ, నవంబర్ 2 : నియోజకవర్గంలో మరో సారి గులాబీ జెండా ఎగురవేసి సత్తాచాటుతామని మణికొండ మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ సమన్వయ కర్త తలారి మల్లేశ్, ఫ్లోర్‌లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటికాలనీ, అల్కాపూర్ టౌన్‌షిప్‌లలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ ఉపాధ్యక్షురాలు లక్ష్మీశ్రీ, బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రావణ్‌కుమార్, పార్టీ నాయకులు లక్ష్మయ్య, శ్రీకాంత్, గంగాధర్, కుమార్ మహిళా విభాగం అధ్యక్షురాలు రూపారెడ్డి, ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

**నార్సింగిలో జోరుగా ప్రచారం**

ఎమ్మెల్యేగా ప్రకాశ్‌గౌడ్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే భారీ మెజార్టీతో గెలిపిస్తాయని నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖయాదగిరి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని గౌలిదొడ్డిలో ఆమె మహిళా నేతలతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్‌కే ప్రజలంతా ఓటువేయాలని అభ్యర్థించారు.

– నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపూర్‌లో మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు రామేశ్వరం నర్సింహ ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారాలను చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రజల ముందే కన్పిస్తోందని, కాంగ్రెస్,బీజేపీలకు అభివృద్ధి అంటే తెలియదని విమర్శించారు. సహకార సంఘం చైర్మన్ కృష్ణ, నాయకులు భిక్షపతి, గోపాల్, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

–నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగిలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని చేపట్టారు. కరపత్రాలను పంచుతూ తెలంగాణ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నార్సింగి గ్రామానికి చేసిన అభివృద్ధిని వివరిస్తూ వారు ఓట్లను అభ్యర్థించారు.

**ప్రకాశ్ గౌడ్‌కు భారీ మెజార్టీ ఖాయం**

శంషాబాద్ రూరల్, నవంబర్ 6 : రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా ప్రకాశ్ గౌడ్‌కు భారీ మెజార్టీ ఖాయమని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గణేశ్‌గుప్త స్పష్టం చేశారు. సోమవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో కౌన్సిలర్ ఆయిల్‌కుమార్ అధ్యక్షతన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గణేశ్‌గుప్త మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ గెలుపుకోసం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి,నార్సింగి మార్కెట్ చైర్మన్ వెంకటేశ్ గౌడ్, పార్టీ నాయకులు దీపమల్లేశ్, రాహుల్,రఫిక్ బాయిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామరక్ష**

అభివృద్ధి,సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు శ్రీరామరక్ష అని మండలాధ్యక్షుడు చంద్రారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌కు మద్దతుగా మండలంలోని హమిదుల్లానగర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించా రు.ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, జడ్పీటీసీ తన్విరాజు,నీరటి రాజు ముదిరాజ్, పీఏసీఎస్ చైర్మన్ దవాణాకర్‌గౌడ్, మంచర్ల మోహన్‌రావు, సర్పంచ్‌లు వట్టెల సతీశ్‌యాదవ్, దండు ఇస్తారి,ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఉపసర్పంచ్ జగన్‌మోహన్‌రెడ్డి, గడ్డం అశోక్‌యాదవ్, భిక్షపతియాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, యాదయ్య, మల్లారెడ్డి, పరమేశ్,సురేశ్, జగదీశ్‌గౌడ్, శివాజీ, లక్మారెడ్డి, ధన్‌పాల్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.



హమిదుల్లానగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న చంద్రారెడ్డి



అత్తాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ అధ్యక్షుడు నయీమొద్దీన్

## ఎంఐఎం అభ్యర్థిగా మాజీ కార్పొరేటర్ రవి యాదవ్

మణికొండ,నవంబర్6:ఎంఐఎం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా లంగర్‌హౌస్ మాజీ కార్పొరేటర్ బెల్లి రవి యాదవ్ పేరును హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ సోమవారం ప్రకటించారు. రవి యాదవ్ గతంలో లంగర్‌హౌస్ కార్పొరేటర్‌గా పనిచేసి పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నాడు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఆశయాలకు అనుగుణంగా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ప్రతి ఓటరును కలిసి విజయం సాధిస్తానని తెలిపారు.

## విద్యార్థుల సంఖ్యను యుడైస్‌లోని సంఖ్యకు సరి చేయాలి

మైలార్‌దేవ్‌పల్లి: నవంబర్ నెల చివరి నాటికి రంగారెడ్డి జిల్లాలోని అన్ని పాఠశాలలు జూనియర్ కళాశాలలో హాజరు లిస్టులోని విద్యార్థుల సంఖ్యను యుడైస్‌లోని సంఖ్యకు సరి చేయాలని రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ విద్యా సెక్టోరల్ అధికారి నరేందర్, రాజేంద్రనగర్ మండల విద్యాదికారి రామిరెడ్డి అన్నారు. ఈ మేరకు మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పద్మశా లిపురంలోని ప్రభుత్వ పాఠశాలలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

# నిరంతర విద్యుత్‌తో భరోసా

- కరెంటు రంది పోయింది...
- పనులు చక్కగా సాగుతున్నాయి
- సంతోషంలో చిరువ్యాపారులు

మణికొండ, నవంబర్ 6: తెలంగాణ వ్యవసాయ రంగానికి సాగునీటితో పాటు విద్యుత్ మరో పెద్ద సమస్య, తెలంగాణ ఏర్పడితే ఈ ప్రాంతం అంధకారం అవుతుందని సీమాంధ్రులు హేళన చేశారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో సీఎం కేసీఆర్ తన చాతుర్యంతో రాష్ట్రాన్ని రైతులను విద్యుత్ సంక్షోభం నుంచి గట్టెక్కించారు. 2016 ఏప్రిల్ 1 నుంచి 9 గంటల ఉచిత విద్యుత్‌ను, 2016 జనవరి 1 నుంచి 24 గంటల కరెంటును అందించారు. 2019లో చిరువ్యాపారులకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తూ దేశంలోనే ఆదర్శనీయమైన పాలనను అందించిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీకే దక్కింది. ఇంతటి మహాకార్యం ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే కొనసాగుతుండటం యావత్తు దేశాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తూనే ఉంది. గడిచిన దశాబ్దకాలంగా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అందజేస్తూ కరెంటు పోతే వార్త తెలంగాణ వ్యాప్తంగా నిలిచింది. క్షణం కూడా కరెంటు సరఫరాలో అంతరాయం లేకుండా అందిస్తూనే చిరువ్యాపారులకు సైతం ఉచితంగా విద్యుత్ సరఫరా అందిస్తున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కింది.



నిరంతర విద్యుత్‌తో కార్పెంటర్ పనులు చేసుకుంటున్న రాజు

విద్యుత్ కోతలు లేకపోవడంతో ఆర్థికంగా స్థిరపడుతున్నాయమని వ్యాపారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నిరంతరాయ విద్యుత్‌తో పాటు బిల్లులను సైతం పెంచకుండా పేదప్రజలకు ప్రయోజనకరంగా తెలంగాణ ప్రభుత్వం చేయూత నిస్తుండటంపై ప్రజలు సంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

### 24 గంటల కరెంట్‌తో సంతోషం



తెలంగాణ ప్రభుత్వం 24 గంటల పాటు ఇండ్లకు విద్యుత్ సరఫరా చేయడంతో రోజు మొత్తం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా ఉంట్లో ఉంటున్నం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో మాకు విద్యుత్ సమస్యలేదు. గతంలో ఎప్పుడు కరెంట్ ఉంటదో లేదో నని అనేక ఇబ్బందులు పడేవారం.

– గృహిణి మనీష, శంషాబాద్

### మా సంపూర్ణ మద్దతు కేసీఆర్‌కే

ఐదు సంవత్సరాలుగా కరెంట్ కోతల్లో ఎలాంటి అంతరాయం ఏర్పడిన దాఖలాలు లేవు. నేను ఐదేళ్ల నుంచి కార్పెంటర్‌గా పనిచేస్తున్న. ఎక్కడా నా పనులను నిలిపిన రోజులు లేవు. నా వ్యాపారం సాఫీగా సాగుతుంది. ఆర్థికంగా పూర్తిస్థాయిలో బాగున్నాం. సీఎం కేసీఆర్ మాలాంటోళ్ల చిన్న వ్యాపారుల సంక్షేమానికి ఎంతగానో చేస్తున్నాడు. మా సంపూర్ణ మద్దతు ఆయనకే.

–రాజు చారి, హైదర్‌గూడ, కార్పెంటర్

### వ్యాపారం సాఫీగా సాగుతుంది

చిరు వ్యాపారులకు తెలంగాణ ప్రబుత్వం అండగా ఉంది. గతంలో దుకాణంలో కరెంట్ ఎప్పుడు వస్తుందో రాదో తెలియకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతూ జనరేటర్ వేసుకొని వ్యాపారం చేసేవాళ్లం. కానీ తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో మాకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌తో ఎలాంటి ఇబ్బందులు లేవు.

– దయానంద్, బట్టల దుకాణం